


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

ఆదివారం 11 జనవరి 2026 పేజీలు 8


# అంతరాష్ట్ర థార్ గ్యాంగ్ సభ్యుడు అరెస్టు

## రూ.85 లక్షల ప్రాపర్టీ, 600 గ్రాముల బంగారం స్వాధీనం

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** బస్సులలో బంగారు ఆభరణాలను దొంగిలించే అంతరాష్ట్ర థార్ గ్యాంగ్ ముఠా సభ్యుని అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానంతో నల్గొండ జిల్లా పోలీసులు పట్టుకున్నట్లు జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఐదుగురు ముఠా సభ్యులు దొంగతనాలకు పాల్పడేవారు అని తెలిపారు. నల్గొండ జిల్లా నుండి రెండు ప్రత్యేక బృందాలు 15 రోజులపాటు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్థులపై ప్రత్యేకంగా ఉంచి మధ్యప్రదేశ్ రాష్ట్ర మనవారు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమర్బాన్ రోడ్డు వద్ద ఒక నిందితుని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన నిందితుడు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ధర్మపురితాలూకా కల్బాట్ గ్రామానికి చెందిన శాల కరక్ కు చెందిన వ్యక్తి అని తెలిపారు. నిందు తిని వద్ద 85 లక్షల విలువైన 60 తులాల బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకొని రిమైండ్ కి పంపినట్లు ఎస్పీ తెలిపారు. విలేకరుల సమావేశంలో నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి, చిట్యాల సిఐ నాగరాజు, సిసిఎస్ఐ శివకుమార్ కానిస్టేబుల్ తదితరులు నిందితులను పట్టుకునేందుకు కృషిచేశారని వారిని జిల్లా ఎస్పీ అభినందించారు. 15 రోజుల పాటు మధ్యప్రదేశ్ థర్ జిల్లాను జల్లెడపట్టి అంతరాష్ట్ర థార్గ్యాంగ్ దొంగల ముఠా సభ్యుడిని నల్గొండ సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి దొంగలించిన 85 లక్షల విలువగల"ఇంటాక్ట్ ప్రాపర్టీ" 600 గ్రాముల బంగారు ఆభ ర ణాలు స్వాధీనం చేసుకున్నారు. ముఠాలోని ఐదుగురు అలవాటు పడిన నేరస్తులు గతంలో ఆంధ్రప్రదేశ్, మహా రాష్ట్ర మధ్యప్రదేశ్ రాష్ట్రం లలో నిందితులు .పరారీలో ఉన్న మిగితా నేరస్తులను కూడా అతి త్వరలో పట్టుకుం టాని జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.




సీఆర్.నం. 341/2025 చిట్యాల పిఎస్ కు సంబందించి తేదీ 05-12-2025 నాడు చిట్యాల పోలీసు స్టేషన్ పరిధిలో ఎన్ ఎల్ 01 బి2 2756 నెంబరు గల బస్సులో భారీ మొత్తం లో బంగారు ఆభరణాల చోరీ జిల్లా లో సంచలనం సృష్టించినది. దీనిని సవాలుగా తీసుకున్న జిల్లా ఎస్పీ గ, హైవే ల వెంట ధాబాల వద్ద ఆగి ఉన్న బస్సులను లక్ష్యంగా చేసుకొని ప్రయాణికుల బంగారు ఆభరణాలు దొంగతనం చేస్తున్న ముఠాలను అదుపులో నికి తీసుకొవాలని రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రత్యేకబృందాలు సిసిఎస్, ఇన్స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి గారి పర్యవేక్షణలో కేసును ఛేదించటానికి వివిధ ప్రాంతాలలో పర్యటించి ఎటువంటి ఆధారాలు లభించని కేసు ను అత్యదునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఇట్టి నేరానికి

(మిగతా వార్త 2 పేజీలో)

# నేను ఉన్నా.. అధైర్యపడవద్దు..

### రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం

### ప్రతిపక్షాల వారి రెచ్చగొట్టే మాటలు నమ్మవద్దు

### ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి

### గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు నుండి నోటీసులు అందుకున్న ఇండ్ల యజమానులకు భరోసా..



**కోదాడ, మేజర్ న్యూస్:** చెరువు భూమిని ఆక్రమించుకొని ఇల్లు కట్టారని మద్రాస్ కు చెందిన గ్రీన్ క్రిమినల్ కోర్టు 372 మంది ఇండ్ల యజమానులకు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి శనివారం ఆ ప్రాంతంలో పర్యటించి బాధితులను పరామర్శించారు. ఎవరు భయపడాల్సిన అవసరం లేదని మీ వెనక నేను ఉన్నానని మనకు అండగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి బాధితులకు భరోసా ఇచ్చారు. ప్రతిపక్ష నాయకులు పని లేక ప్రజలను రెచ్చగొడుతున్నారని వారిని నమ్మవలసిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం ద్వారానే ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలోనూ చెరువులు కుంటల కు చెందిన భూముల సమస్య ఉందని, దానికి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. గ్రీన్ క్రిమినల్ కోర్టు కు ఎవరైనా ఫిర్యాదు చేస్తేనే స్పందిస్తుందని కోర్టుకు ప్రభుత్వం ద్వారా న్యాయవాదులు పెట్టి సమాధానం ఇస్తామని హామీ ఇచ్చారు. చెరువు కట్ట చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి ప్రజలకు ఉపయోగపడే విధంగా (మిగతా వార్త 2 పేజీలో)

# వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

### డ్రోన్ కెమెరా తో హైవేపై నిఘా

### రహదారి వెంట గ్రామాల రైతుల అప్రమత్తత అవసరం

### సూర్యాపేట ఎస్పీ నరసింహ

**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా జాతీయ రహదారి 65 పై సూర్యాపేట పట్టణ పరిధి ఎఫ్‌సిఐ గోదాం వద్ద వాహనాల రద్దీని జిల్లా ఎస్పీ నరసింహ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా డ్రోన్ కెమెరాతో రహదారి పై వాహనాల యొక్క వేగాన్ని రద్దీని పర్యవేక్షణ చేయడం జరిగింది, పండుగకు వెళ్లే వాహనదారులు ప్రజలు సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని సంతోషంగా పండుగ జరుపుకోవాలని తెలుపుతూ పుష్పాలు అందించి సూచనలు చేశారు. వాహనాల రద్దీని డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రా ప్రాంతానికి వెళ్ళే వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలని అన్నారు. అదికవేగంతో వాహనాలు నడవద్దు, నిద్ర మత్తులో వాహనాలు నడపవద్దు అని అన్నారు, దూర ప్రయాణం వల్ల అలసిపోవడం, నిద్ర మత్తు కారణంగా ప్రమాదాలకు జరిగే అవకాశం ఉన్నది తగు జాగ్రత్తలు పాటించాలి, వాహనాలు కండిషన్ లో ఉండాలి. చలి ప్రభావం, పొగమంచు ఉంటుంది రాత్రి సమయంలో ప్రయాణంలో డ్రైవర్ అప్రమత్తత అవసరం అని కోరినారు. అత్యవసర సమయంలో రహదారుల అధికారులను లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సహాయం పొందాలి. రోడ్డు ప్రక్కన అనధికారికంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు అని విజ్ఞప్తి చేశారు. బారి వాహనాలు ఒక క్రమంలో వెళ్ళాలి, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు అన్నారు. జిల్లా పరిధిలో జాతీయ రహదారి 65 పై విస్తరణ పనులు, మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి కాబట్టి అవసరమైన చోట పోలీసు డైవర్షన్స్ ఏర్పాటు చేసి గమనిక బోర్డులు పెట్టడం జరిగినది వాటిని పాటిస్తూ వాహందారులు నెమ్మదిగా వెళ్లాలి అన్నారు. పండగకు వెళ్లే సమయంలో, తిరుగు ప్రయాణం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత కల్పిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు సంభవించకుండా స్థానిక ప్రజలను అప్రమత్తం చేశామని సూచించారు, రోడ్డు భద్రత కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ట్రాఫిక్ రద్దీని, వాహనాల ను పునరుద్ధరించడం కోసం ముఖ్యమైన మల్లింపులు చేపట్టడం




జరిగినది అన్నారు. హైదరాబాద్ నుండి గుంటూరు వెళ్లేవారు నార్కెట్పల్లి నుండి మిర్యాలగూడ మీదుగా వెళ్లాలని తెలిపారు. రాజమండ్రి, వైజాగ్ వైపు వెళ్లేవారు నకిరేకల్ వద్ద జాతీయ రహదారి వైపు తీసుకుని అర్వపల్లి, బంగ్లా ఖమ్మం మీదుగా వెళ్లాలని..రాజమండ్రి, విజయనగరం, కాకినాడ, వైజాగ్, శ్రీకాకుళం వైపు వెల్లే వాహనాలను టేకుమట్ల వద్ద ఖమ్మం వైపు మల్లించాము అని సూచించారు. ఖమ్మం నుండి సూర్యాపేట వైపుగా ..హైదరాబాద్ వెళ్లే వాహనాలు చివ్వెంల మండలం వట్టిఖమ్మంపహాడ్ వద్ద సర్వీస్ రోడ్డు నుండిసూర్యాపేట పట్టణం మార్గంలోకి మల్లించి సూర్యాపేట పట్టణం మీదుగా హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్ళవచ్చు అని సూచించారు. ముఖ్యంగా జాతీయ రహదారి వెంట గల సూర్యాపేట రూరల్, చివ్వెంల, మునగాల, కోదాడ మండలాల పరిధిలో గల గ్రామాల రైతులు, ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్ళేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని,తప్పుడుమార్గంలో వాహనాలు, పశువులను తీసుకువెళ్లడం ప్రమాదం అని గమనించాలి అన్నారు. పోలీసు సిబ్బంది రోడ్లపై 24 గంటలు గస్తీ నిర్వహిస్తారు, సిఐల పర్యవేక్షణలో ఎన్ 65 పై పెట్రోలింగ్ నిర్వహిస్తారు, బ్లాక్ స్పాట్స్ వద్ద వాహనాలు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నాం, రహదారి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారు. సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి తప్పుడు మార్గంలో వాహనాలు నడిపినా, రోడ్లపై న్యూసెన్స్ చేసినా, ఎక్కడపడితే అక్కడ వాహనాలు అపినా కేసులు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నిత్యం వాహనాలు తనిఖీ లు చేస్తూ మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్ నిరోధించాలి అని సిబ్బందికి సూచించారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధి

**చిట్యాల, మేజర్ న్యూస్:**చిట్యాల మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగినవే తప్ప కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం లో వచ్చిన నిధుల తోటి సీసీ రోడ్లు ,డ్రైనేజీ పనుల పేరిట ఎంపీ ,ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేస్తున్నారే తప్ప వారు తీసుకువచ్చిన నిధులు కావని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చిట్యాల మున్సిపాలిటీకి 19 కోట్ల అభివృద్ధి పనులు తీసుకొచ్చానని పేర్కొన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, డబ్బులతో ఓట్లను కొనుగోలు చేద్దామని చూస్తుందని తెలిపారు. ఆరు గ్యారంటీలను గాలికి వదిలేసిందని, రైతుబంధు రుణమాఫీ పెన్షన్ పథకాలను చేయడం లేదని అన్నారు. ధర్మం కోసం పనిచేసే బీఆర్ఎస్ కార్యకర్తలను మున్సిపల్ ఎన్నికలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మయ్య, కూరెళ్ళ లింగస్వామి ,శేపూరి రవీందర్, మెండే సైదులు, ఆగు అశోక్, బొబ్బలి శివ శంకర్ రెడ్డి, ఎండి అప్సర్, మందడి జనార్దన్ రెడ్డి, చిత్రగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## కొమ్ము వెంకన్న మృతి పార్టీకి తీరనిలోటు



**నూతనకల్,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమ్ము వెంకన్న మృతి పార్టీకి తీరని లోటని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి లు అన్నారు.శనివారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన కొమ్ము వెంకన్న అనారోగ్యంతో మృతి చెందడంతో వారి మృతదేహంపై పార్టీ కండువా కప్పి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు కుంట చంద్రారెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్,నాయకులు బుచ్చిరెడ్డి,పవన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్,జహంగీర్,పాల్వాయి కార్తీక్,ఇమ్మడి విజయ్, పర్షరాములు, నాగయ్య, తాళ్ల సింగారం సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్,భానాల వీరారెడ్డి,పవన్ రెడ్డి,మెట్టు అనంతరెడ్డి,మిర్యాల నరసయ్య, పబ్బతి సుమన్,కృష్ణా,రాజశేఖర్, నాగయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ను కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు ఆవిష్కరణ చేశారు. ఈ సంద ర్భంగా కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ సూర్య దినపత్రిక నిజమైన వార్తలను నిర్భయంగా రాస్తూ పత్రిక లలో ప్రచురిస్తూ ప్రజలలో నమ్మకాన్ని కూడగట్టుకుంటుందని అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో ఉపసర్పంచ్ కొడిదాలపద్మ వెంకటయ్య,వార్డు సభ్యు లు బూడిద మంజుల మల్లేష్ యాదవ్, బత్తుల మమత విజయ్, ఊరే నరేష్, నజీర్ మౌలానా, బొడిగె శంకర్ గౌడ్, వస్కూల స్వప్న శ్రీను, పర్వతం కొండలు, కొండమల్లేపల్లి మండల పత్రిక విలేకరుల సంఘం అధ్యక్షులు ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఉన్నారు.

## ఒక వృద్ధురాలిని చిత్ర హింసలు పెడుతున్న మనవడికి దేహ శుద్ధి చేసిన స్థానికులు.




**కోదాడ, మేజర్ న్యూస్:** చేతబడి అనే నెపంతో కోడలు, మనవడు 9 నెలలుగా వృద్ధురాలు అన్నపూర్ణను బంధించి చిత్ర హింసలు పెడుతున్నారని, విషయాన్ని స్థానికులు గమనించి విడిపించి ఉన్న ఘటన శనివారం కోదాడ పట్టణంలో చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో ఉన్న ఆస్తిని రెండు కోట్ల రూపాయలకుఅమ్మి కొడుకు శ్రీనివాస్ రెడ్డికి ఇచ్చానని,నెలకు వచ్చే పింఛన్ 38 వేల రూపాయలను మనవడు తీసుకుంటున్నాడని వృద్ధురాలు తెలిపింది. కిటికీలో నుంచి చూసిన స్థానికులు వృద్ధురాలని ఇంటి నుంచి విడిపిస్తుండగా కుటుంబ సభ్యులు అడ్డుపడి గొడవకు దిగారు. కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ నందు వృద్ధురాలు ఫిర్యాదు చేసింది దీంతో ఆమెను చికిత్స నిమిత్తం వృద్ధురాలిని కోదాడ ప్రభుత్వాసుపత్రికి స్థానికులు తరలించారు.

## భూ ఆధార్ పథకానికి రైతు నమోదు తప్పనిసరి..



**నూతనకల్, మేజర్ న్యూస్:**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ ఆధార్ పథకం వివిధ పథకాల లబ్ధి పొందేందుకు వ్యవసాయ భూమి పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులు తమ భూముల వివరాలను అంతర్జాలంలో నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల ఎక్స్ టెన్షన్ అధికారి భుషిగంపల జానయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.భూమి పట్టాదారు పాసుపుస్తకం కలిగినరైతులు సమీపంలోని మీసేవ కేంద్రాలలో ఈనెల 16 లోగా నమోదు చేసుకోవాలన్నారు.ఓటిపి కోసం ఆధార్ కార్డుకు లింకు ఉన్న సెల్ ఫోన్ ను తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. అంతర్జాలంలో నమోదు చేసుకుంటేనే వివిధ రకాల ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారని పేర్కొన్నారు.

## అంతరాష్ట్ర థార్ గ్యాంగ్ సభ్యుడు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)




పాల్పడినది మధ్యప్రదేశ్ రాష్ట్రం థార్ జిల్లాకు చెందిన అలవాటుపడిన నేరస్తులుగా గుర్తించినారు. తదుపరి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవాం ఇట్టి రెండు ప్రత్యేక బృందాలను మధ్యప్రదేశ్ రాష్టనికి పంపడం జరిగినది . ఇట్టి ప్రత్యేక బృందాలు 15 రోజుల పాటు మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలలో పర్యాటించి అత్యదునిక సాంకేతిక పరిజ్ఞానం తో నేరస్తులపై ప్రతెక నిఘా ఉంచి మధ్యప్రదేశ్ రాష్ట్రం మనవార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమర్బాన్ క్రాస్ రోడ్డువద్ద ఒక నింది తుదడిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా, అతడు తన సహచరులు అష్రఫ్ ఖాన్, సైఫ్ అలీ ఖాన్, జాబర్ ఖాన్, ఉమర్ ఖాన్లతో కలిసి పైన పేర్కొనబడిన నేరాన్ని చేసినట్టుగా అంగీకరించినాడు మరియు గత కొన్నేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో హైవేలపై ప్రయాణించే బస్సులను లక్ష్యంగా చేసుకునిదొంగతనాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించాడు. విచారణలో భాగంగా గతంలో కూడా ఇట్టి ముఠా 2022 ,2023 సంవత్సరం లో కూడా విజయవాడ హైవే పై ఇవే ప్రదేశాలలో హెూటల్ ల వద్ద ఆగి ఉన్న బస్సు నుండి భారీమొత్తంలో డబ్బులను మరియు బంగారు ఆభరణాలను దొంగలించి నట్టు తెలిపినాడు. ఇట్టి నిడితుదిని మునవ్వర్ న్యాయస్థానం నందు హాజరు పరిచి ట్రాన్సిట్ వారెంట్ పై జిల్లాకు తీసుకోరవడం జరిగినది.నిందితుడి వద్దనుండి రూ.85 లక్షల విలువైన 60 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి ముఠా సభ్యులను గతంలో చేసిన పాతనేరాలను వెలికితీసి సమగ్ర విచారణ కై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగినది.

**పట్టుబడిన నేరస్థుని వివరాలు:**

1.షా అల్లా రఖా,వయస్సు: 30 సంవత్సరాలు,వృత్తి: డ్రైవర్,నివాసం: ఖల్ఘాట్ గ్రామం, ధర్మపురి తాలూకా, థార్ జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రం.ఇట్టి ముఠా సభ్యులను సిఅబశ్రీశ్రీసిఅబశ్రీశ్రీఎస్, ఇన్స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి గారి పర్యవేక్షంలో పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన, చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు ,సి.సి.ఎస్ ఎస్ఐ శివ కుమార్, మరియు సి.సి.ఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, పుష్పగిరి, నాగరాజు, కానిస్టేబుల్స్ వెంకటేష్, సాయి కుమార్ , జూనేద్ , శివరాజు, మహేశ్, కమల్ కిశోర్. చిన్న బాబు మరియు ఇతర సిసిఎస్ సిబ్బందిని జిల్లా ఎస్.పి. గారు ప్రత్యేకంగా అభినందించి రివార్డును ప్రకటించారు.

## నేను ఉన్నా.. అధైర్యపడవద్దు

(మొదటి పేజీ తరువాయి)



వాకింగ్ టాక్ లను ఏర్పాటు చేస్తానని, అందుకు ఎస్టిమేషన్లు కూడా జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజలకు పేదలకు నష్టం చేకూర్చే పని ఏది చేయదని అన్నారు. మీరు ధైర్యంగా ఉండండి, ఎవరో వచ్చి చెప్పే మాటలను నమ్మవద్దని అన్నారు. ఎవరికి ఇబ్బంది కలగకుండా చెరువు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వచ్చిన సందర్భంగా స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ బాధను ఆవేదనను చెప్పుకున్నారు. ఎమ్మెల్యే ప్రతి ఒక్కరికి భుజం తట్టి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానికులు కాంగ్రెస్ నాయకులు అంబటికర శ్రీనివాస్, కందర బోయిన వీరస్వామి, అంబటి కర్ర వెంకటేష్, వెంకన్న, గురుమూర్తి తో పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, పెండెం వెంకటేశ్వర్లు, ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**కోదాడ, మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం నుండి కోదాడ నియోజకవర్గం లోని పలువురు లబ్ధిదారులకు మంజూ రైన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా 2007 మందికి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి కి చెందిన రెండు కోట్ల ఒక లక్ష రూపాయల చెక్కులు, ఒక కోటి 25 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి యువతుల పెళ్లిలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఎంతో ఉపయోగపడుతుందని, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి వారం లాంటిదని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రజా అవసరాల సంక్షేమ పథకాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, జిల్లా గ్రంథలయ చైర్మన్ వంగవీటి రామారావు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల సర్పంచులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్, విబి రామ్ జీ చట్టం, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలి

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మోడీప్రభుత్వంఅవలంబిస్తున్నటువంటి కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ సిఐటియు, ఏఐకేఎస్, వ్యవసాయ కార్మిక సంఘాశీ ఆధ్వర్యంలో చేపట్టిన జీపు జాత శనివారం మిర్యాలగూడ మండలం భాగ్యగోపసముద్రం తండాకుచేరుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మె జయప్రదం కోసం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మోడీ ప్రభుత్వ విధానాలపై ప్రచార జీపుజాత నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కార్మికులు, కర్షకులను, వ్యవసాయ కార్మికులను, కలుస్తూ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై వారికి అవగాహన కల్పిస్తూ ఈనెల 18న నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నామని వాటిని, జయప్రదం చేయాలని కోరారు. లేబర్ కోడ్స్, విబి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చెయ్యాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కాలరాసిందని విమర్శించారు. ఈ చట్టాలు అమలు అయితే కార్మిక వర్గం నిరాధారులుగా మారుతారని ఆందోళన వ్యక్తం చేశారు. వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి దాని స్థానంలో విబిజి రాంజీ పేరుతో కొత్త చట్టం తెచ్చి ఉపాధి కూలీల పొ ట్టలు కొట్టే చర్యలకు పూనుకుందన్నారు. నూతన విద్యుత్ సవరణ చట్టం 2025 ద్వారా భవిష్యత్తులో రైతాంగానికి, పేదల కు ఇస్తున్న ఉచిత కరెంటును రద్దు చేసే కుట్ర చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం ఈ 2 సంవత్సరాల కాలంలో నూతన ఆర్థిక విధానాలను వేగంగా అమలు



చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పన్నంగా అప్పజెప్పుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య విద్వేషాలు నింపుతూ నిరంకుశ పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ విధా నాలపై రైతు, వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జనవరి నెల నుంచి ఫిబ్రవరి 12 వరకు ఈ ప్రభుత్వ విధానాలపై పెద్ద క్యాంపె ఎయిన్ నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే జీపు జాత చేస్తున్నామని, జీపు జాత కార్యక్రమాలను రైతాంగం కార్మిక వర్గం ప్రజలు సహకరించి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, భాగ్య గోపసముద్రంతండా సర్పంచ్ సరస్వతి రవినాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవిందరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శాఖ కార్యదర్శి రవి, నాయకులు హెూస్య, సైదా నాయక్, బాబు, శ్రీను పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఉద్యమకారుల ఫోరం నాయకులు



**వలిగొండ, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట శనివారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఉద్యమకారుల ఫోరం నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షకు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమ కారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగుఅంజన్న,వలిగొండ మండల ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, కొండూ రు శ్రీరాములు, కొండూరు సత్తయ్య, సుంకి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం



**సూర్యాపేట రూరల్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి లో వికాస తరంగణి, చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవస్థానం సారథ్యంలో ఉచిత గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ మహిళా ఆరోగ్య శిబిరం శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారుగా 120 మందికి స్క్రీనింగ్ టెస్ట్ చేసి 12 మందిలో డాక్టర్ సోఫా సింగ్ ఆధ్వర్యంలో లక్షణాలు గుర్తించి చక్రపాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మందులు అందజేశారు. కార్యక్రమం లో దేవాలయ కమిటీ చైర్మన్ రాజబాబు రెడ్డి, పద్మా రెడ్డి తాటికొండ, స్క్రీనింగ్ టెస్ట్ టెక్నీషియన్ పద్మ కందిమల్ల, ఓపి సిస్టర్ పద్మ పంటపగడ, మెడిసిన్ రమారెడ్డి, రిక్రూట్మెంట్ అరుణ రెడ్డి, టెక్నీషియన్ మధుమితారెడ్డి, జెట్టి జ్యోతి,గవ్వ సునీత, గవ్వ ఉమా, శ్రీదేవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**ఆలేరు,మేజర్ న్యూస్:** ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని విఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థినుల కోసం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు నోముల భారతమ్మ మరియు వడ్డెమాను రాణి లు ముగ్గుల పోటీ న్యాయ నిర్ణేతలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నోముల భారతమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థినిలు ప్రత్యేక శ్రద్ధతో,ఆత్మవిశ్వాసంతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఇంటర్నెట్‌ను వినోదానికి కాకుండా విద్యకు ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాలని అన్నారు. రానున్న కాలంలో మహిళలే ఎక్కువగా ఉద్యోగాలు సాధించే స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పుట్టల సాగర్,కార్యదర్శి కాసుల నరేష్,ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్,సభ్యులు కంతి రాజ్ కుమార్,నాని,కళాశాల అధ్యాపకులు ఉప్పలి రాజు,పరశురాములు, మానస, మధుసూధన్, కమలాకర్,సునంద,వీరచారి,ఉప్పాచారి,కృష్ణ కుమార్,రమేష్, ఇందిర జాస్మిన్,సుబాష్,సింధు,నర్మద తదితరులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు పబ్బోజు మమత,జంగ ప్రవళిక,ఆలేటి రంజిత,కొండోజు శృతి,మీడిదొడ్డి భార్గవి,కొమ్మరాజుల దీక్షిత,పర్రె ప్రణీత,శ్యామల,సౌమ్యశ్రీ తదితరులు తమ ప్రతిభను ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా స్థాయి క్రీడలను విజయవంతం చేయాలి..

**నూతనకల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నేటి (ఆదివారం) నుంచి ఈ నెల16 వరకు నిర్వహించే జిల్లాస్థాయి క్రీడలను విజయవంతం చేయాలని ఫ్రెండ్స్ యూత్ సభ్యులు కో రారు. శనివారం జిల్లాస్థాయి క్రీడల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సూర్యాపేట,నల్గొండ, మహబూబబాద్,ఖమ్మం, వరంగల్ జిల్లాల స్థాయి క్రికెట్, క్యారం (డబుల్స్) పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కబడ్డీ పోటీల వివరాలకు సంప్రదించాలనేవారు 9885776077,8072303965, 9666952444, 9398482565 నెంబర్లను,క్యారమ్స్ కు 8328272112, 8466866488 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మాదిరెడ్డి విజయేందర్ రెడ్డి,క్రాంతి రెడ్డి, వివేక్ రెడ్డి,విగ్నేశ్వర్, కళ్యాణ్, వేణు,ఉదయ్ రెడ్డి,మహేందర్ తదితరులున్నారు.

# ఘనంగా బత్తుల ఉషయ్య జన్మదిన వేడుకలు



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య జన్మదిన వేడుకలు స్థానిక శబరి గార్డెన్లో ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకల సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని శాలువాలతో సత్కరించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దైద రవీందర్, నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, రేగట్టె రజిత వెంకట గోపాల్ రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి, ఎల్లెందుల కిట్టు, కర్నాటి వెంకన్న గౌడ్, పాశం శ్రీనివాసరెడ్డి, జక్కలి పరమేష్ యాదవ్, షాపల్లి సర్పంచ్ స్వామి, గోలి సాగర్ రెడ్డి, యానాల రామ్ రెడ్డి, చిరుమర్తి ఉపేందర్, చిరుమర్తి ధర్మయ్య, కొంపెల్లి సైదులు, మాదాసు నరసింహ, విజయ్, సత్యనారా యణ, బొంబాయి నరసింహ, నేతకాని కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ప్రజ్ఞ హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**మునగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రజ్ఞ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మకర సంక్రాంతి యొక్క ప్రాముఖ్యతను కరస్పాండెంట్ కే కృష్ణమూర్తి ఉపాధ్యాయులకు క్లుప్తంగా తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయుని లకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

# సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని శ్రీ గాయత్రి విద్యాసంస్థలు ఆధ్వర్యంలో నిర్వహించే విశాలా భారతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటించారు. సంబరాలలో భాగంగా పాఠశాల ఆవరణ మంతా సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు గంగిరెద్దులతో విన్యాసాలు, పల్లెటూరితనంతో హరిదాస సంకీర్తనలు భోగిమంటల చుట్టూ విద్యార్థుల కోలాటాలు కోలాహలం వాతావరణం సృష్టించారు. విద్యార్థులకు భోగి పండ్లు పోశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కోడెల ఆంజనేయులు, అధ్యాపక బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా గృహ జ్యోతి పథకం కింద 52 లక్షల 83 వేల మంది లబ్ధి

**ప్రతినెల 3,593 కోట్ల విద్యుత్ బిల్లును ప్రభుత్వం చెల్లిస్తుంది**
**కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలలో లక్ష 4 వేల మందికి గృహ జ్యోతి పథకం అమలు**
**ప్రతినెల 3 కోట్ల 50 లక్షల బిల్లులు ప్రభుత్వం చెల్లిస్తుంది.**
**ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి**

**కోదాడ, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకంతో రాష్ట్రవ్యాప్తంగా 52 లక్షల 83 వేల మంది లబ్ధిదారులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ద్వారా ప్రయోజనం చేకూరుతుందని, దీంతో ప్రతి నెల 3,593 కోట్ల విద్యుత్ బిల్లులను ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని, అదేవిధంగా ఆ పథకం ద్వారా కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలలో 1,4,000 మంది లబ్ధి పొందుతున్నారని, వారికి చెందిన ప్రతినెల విద్యుత్ బిల్లు మూడు కోట్ల 50 లక్షల రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుందని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి అన్నారు. శనివారం కోదాడ మండలంలోని

తొగర్రాయి గ్రామం లో గృహ జ్యోతి పథకం క్రింద లబ్ధి పొందుతున్న వారికి ప్రభుత్వం తరుపున విద్యుత్‌శాఖ మంత్రి బట్టివిక్రమార్క రాసిన లేఖలను లబ్ధిదారులకు అందజేశారు.అదేవిధంగా ప్రభుత్వంహామీలు ఇచ్చిన పథకాలు అన్నిటిని కూడా ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందనిపథకాలు అమలుచేస్తున్న ప్రభుత్వంపైప్రతిపక్షాలు విమర్శలు సరైనవికావని అన్నారు.పథకాలులబ్ధి పొందుతున్న ప్రజలే వారికి సరైన సమాధానం ఇస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. విద్యుత్




బిల్లులు తగ్గడంతో ప్రజలు డబ్బును కుటుంబ అవసరాలకు ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రజల పక్షానే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

**పల్లె దేవతలు సమ్మక్క సారక్క జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి..**

తొగర్రాయి గ్రామంలో పల్లె దేవతలుగా వెలుగొందుతున్న సమ్మక్క సారక్క జాతరలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనం ఎత్తున పెట్టుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణ చేసి మొక్కులు చెల్లించి పూజ నిర్వహించారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లిక్కి గురవమ్మ వెంకటయ్య, విద్యుత్ శాఖ డి ఈ ఈ కృష్ణయ్య, ఏడిఈ వెంకన్న,ఏఈ సైదా,మండల నాయకులు వరప్రసాద్ రెడ్డి,సీతారామరెడ్డి,శ్రీనివాసరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఈ నెల 18న జరిగే సభకు భారీగా తరలి రావాలి




**కోదాడ, మేజర్ న్యూస్:** ఈనెల 18న ఖమ్మంలో లక్షలాదిమందితో జరిగే ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు మేకల శ్రీనివాసరావు శనివారం కోదాడ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పిలుపునిచ్చారు.కార్మిక కర్షక పేద ప్రజల పక్షాన 100 సంవత్సరాలుగా పోరాడుతున్న ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని దేశంలో ఎన్నో సుదీర్ఘ పోరాటాలు ఆందోళనలు నడిపి నేటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ ముగింపు సభను జయప్రదం చేద్దామని, ఇంటికో మనిషి ఊరుకో బండి చేయి చేయి కలుపుదాం ఖమ్మం ఖిల్లాకు నడుద్దాంలి అని కార్మికుల లోకానికి పిలుపునిచ్చారు.వెట్టి చాకిరి వ్యతిరేకంగా బాంచన్ దొర నుండి బానిస సంకెళ్లు విముక్తికై బంధువులు బట్టి తెలంగాణ సాయుధ పోరాటం ఉవ్వెత్తున నడిపిన ఘనత వందేళ్ళ సిపిఐదని అలాంటి చరిత్ర కలిగిన కమ్యూనిస్టు సభను జయప్రదం చేయడం ద్వారా నేటి పెట్టుబడి దారీ పాలకవర్గాలు చెంపపెట్టుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా నాయకులు షేక్ లతీఫ్, త్రిపురం సుధాకర్ రెడ్డి, శ్యామల,అశోక్,ఎస్ రాఘవ రెడ్డి, ఏ శ్రీనివాస్,ఎస్కె బాబు, రాఘవులు, కర్ల కాంతారావు,జానీ కొండలు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్:** ఆలేరు నియోజక వర్గంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య సప్పుడు లేదు అన్నారు.జనవరి 10ఆదివారం ఉదయం 9:00 గంటలకు యాదగిరి గుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో ఆలేరు నియోజక వర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్



ఫండ్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ “అపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ తక్షణ సహాయంగా ఉపయోగపడుతోంది. అలాగే పేద కుటుం బాల ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప భరోసాగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తున్నాం అని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబం సంక్షేమమే మా లక్ష్యం. ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా, ప్రజల చేతుల్లోకి చేరాలన్నదే నా బాధ్యత” అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తప్పనిసరిగా ఏదైనా గుర్తింపు కార్డుతో హాజరుకావాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**నిడమనూరు, మేజర్ న్యూస్ :** నిడమనూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్ ను మండల రిపోర్టర్ నల్లబోతు శివకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై ఉప్పు సురేష్, సర్పంచ్ శేషరాజు సంధ్యా శ్రీనివాస్ లు ఆవిష్కరించారు. ఎస్సై సురేష్, సర్పంచ్ సంధ్య శ్రీనివాస్ లు స్థానిక నాయకులతో కలిసి సూర్య దినపత్రిక క్యాలెండర్ ను పోలీస్ స్టేషన్ వద్ద శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా న్యూస్ పేపర్ పనిచేస్తుందన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకురావడమే పత్రికల ప్రధాన లక్ష్యమని ఆ దిశగా జర్నలిస్టులు పనిచేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ శేషరాజు సంధ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి గ్రామ ప్రజలు, నాయకులు, అధికారులు, సహకరించాలని కోరారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబోతు వెంకటేశ్వర్లు, దాసు, కోటి, మాడుగుల ఆంజనే యులు, రాములు, పుల్లయ్య, కంచర్ల రవీందర్ రెడ్డి, బోయపల్లి శ్రీకాంత్‌పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనల ద్వారా విద్యార్థులకు విషయ పరిజ్ఞానం



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం నాడు ఎక్స్పోజర్ విసిట్ లో భాగంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు, బుధవనం ను సందర్శించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ తెలిపారు. బహుళార్ధక సాధక నాగార్జునసాగర్ ప్రాజెక్టు డ్యాం, జల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం ,టర్బైన్లను ప్రత్యక్షంగా చూడటం, విద్యుత్ ఉత్పత్తి జరిగే పద్ధతిని అవగాహన, బుద్ధ వనం ,మహా స్తూపం, గ్రీన్ పార్క్, బుద్ధ చరిత్ర వనం, ధ్యాన కేంద్రం, అజంతా సాంచి కలింగ స్థూపాలను, ధర్మ గంట, మెడిటేషన్ సెంటర్లను సందర్శించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనల విద్యార్థులకు విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. కార్యక్రమాలలో భాగంగా “ఎక్స్పోజర్ విజిటు క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులకు విషయ పరిజ్ఞానంతో పాటు వినోదం వికాసం, కలుగుతుందని తెలిపినారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఈ. శ్రీనివాసరెడ్డి, డి. లింగయ్య, కె . రామకృష్ణ ,కరుణ, పద్మావతి,ఎస్ .కె . ఖాజా మియా, ఎం. వీర బ్రహ్మచారి, ఎం. చిన్నప్ప, ఎం.జానకి రామ్, బడుగుల సైదులు, శ్రీనివాసరావు , సురేషు, విజయ, సునీల్, స క్రూ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు ప్రారంభం

**అడ్డ గూడూరు, మేజర్ న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని డి.రేపాక గ్రామంలో రేపాక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ శ్రీకాంత్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ దైద పురుషోత్తం రెడ్డి, చిప్పలపల్లి యాదగిరి డిప్యూటీ తహసీల్దార్ తుంగతుర్తి ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ : గ్రామీణ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ధారుడ్యాన్ని పెంచుతాయని మరియు క్రీడాకారుల యొక్క నైపుణ్యాన్ని వెలికి తీస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, అధ్యక్షులు సూదగాని సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు గొలుసుల వినోద్, రాపోలు శేఖర్, ప్రధాన కార్యదర్శి బి. చింటు, కోశాధికారులు బొనుగ వెంకట్ రెడ్డి, బొనుగ అగ్నివేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి చిప్పలపల్లి కృష్ణ , లొడంగి వి శాంత్, అన్నారం వెంకన్న, సభ్యులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిప్పలపల్లి పరశురాములు, వార్డు మెంబర్స్



రాపోల్ యాదగిరి, చొలడ్ల వెన్నెర రవి , సూరారం నవీన్, బొనుగ వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీపోటీల్లో ప్రతిభ కనబరిచిన భగవాన్

**మేళ్లచెర్వు, మేజర్ న్యూస్:** ఇటీవల జరిగిన జాతీయస్థాయి అండర్ 14 కబడ్డీ క్రీడా విభాగంలో చతిస్గఢ్ రాష్ట్రం బిల్లాస్పూర్ లో ఈనెల 6 నుండి 9 వరకు జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో మేళ్లచెరువు గిరిజన గురుకుల విద్యార్థి భగవాన్ ఉత్తమ ప్రతిభ చూపించడం జరిగింది. అందుకు కళాశాల ప్రిన్సిపల్ డి మధుకర్ సర్, ఎస్‌విపి-మాదాసు మధు



జెవిపి- శేఖర్ బాబు, పిఈటి కోటేశ్వరరావు,పిడి కిషన్, అధ్యాపక బృందం 9క్లాస్ విద్యార్థి భగవాన్ ను అభినందించడం జరిగింది.

# లక్ష్య సాధనకు నిరంతర కృషి అవసరం

## -మల్కాజ్‌గిరిఎంపీ ఈటల రాజేందర్

**బొమ్మలరామారం మేజర్ న్యూస్:** విద్యార్థి దశలోనే నిబద్ధతతో శ్రమించి లక్ష్యంతో ముందుకు సాగితే జీవితంలో సాధించలేనిది ఏమీ లేదని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. మనిషి జీవితంలో విద్యార్థి దశ మహోన్నత మైనదని ఈ సమయంలోనే నిష్టతో ఎదగాలని ఈటెల సూచించారు. బొమ్మల రామారం మండలంలో రంగాపూర్ గ్రామ పరిధిలో ఉన్న నేషనల్ డిఫెన్స్ అకాడమీ సీనియర్ ఇంటర్ విద్యార్థుల ఫేర్వెల్ కార్యక్రమంలో ఈటల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డిఫెన్స్ అకాడమీ కళాశాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నారని ఇక్కడి విద్యార్థులు దేశవ్యాప్తంగా అనేక ఉన్నత అవకాశాలతో గొప్పగా ఎదుగుతుండడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. నేటి సమాజంలో జరుగుతున్న కొన్ని ఆకృత్యాలు, వెర్రి తలలు వేస్తున్న సన్నివేశాలు బాధలు కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. లక్ష్యం లేకుండా చదువు కొనసాగించడం నిరర్థకమని స్పష్టమైన ఆలోచనతో విద్యార్థి దశ నుండే సంకల్పంతో ముందుకెళ్లాలని ఆయన సూచించారు.డాక్టర్ వకుళాభరణం ప్రసంగిస్తూ.... డిఫెన్స్ అకాడమీలో ఇంటర్ మీడియట్ పాఠ్యాంశాలతో పాటుగా, అదనంగా ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ మున్నగు శాఖలలో ఉన్నత ఉద్యోగాల నిమిత్తం ప్రత్యేక శిక్షణ కోర్సులు అందజేయడం గొప్పగా ఉంది అన్నారు. ఇక్కడి విద్యార్థులు దేశవ్యాప్తంగా ఇప్పటికే పలు కీలక ఉద్యోగాలను సాధించడం గమనించదగింది అన్నారు. ఉద్యోగరీత్యా నిబద్ధతతో దేశ రక్షణ అంశంలో ఆయా శాఖల ఉద్యోగులుగా చేస్తున్న కృషి గొప్పది అన్నారు. వారి సేవలు ఈ దేశం ఎప్పటికీ మరువలేనివి అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ



వీర షాహిదుల జ్ఞాపకార్థం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన సైనిక మ్యూజియం ఈ దేశం యొక్క గొప్ప ఔన్నత్యానికి నిదర్శనం , సాక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమానికి అకాడమీ చైర్మన్ డాక్టర్ కోరే రాజ్ కుమార్ అధ్యక్షత వహించగా, డైరెక్టర్ శ్రీమతి కోరే నవ్య శ్రీ సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా మానవ వ్యక్తిత్వ వికాస నిపుణులు కృష్ణ చైతన్య రెడ్డి వంశీకృష్ణారెడ్డిల ప్రసంగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తినీ రగిలించే ప్రదర్శనలు విద్యార్థులచే అంగరంగ వైభవంగా ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మాజీ సైనికబ్రిగెడార్ ప్రశాంత్ హిలగరి, మాజీ కర్నూల్ డీకే దాస్, డీన్ ఆర్కే రావు ప్రిన్సిపల్ అంజయ్య, విద్యావేత్త బాల నరసింహ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు

## వస్య నాయక్‌కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు..



**గరిడేపల్లి, మేజర్ న్యూస్ః** కల్మలచెరువు లుంబా తండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు .గుగులోతు వశ్యా నాయక్అనారోగ్యంతో మరణించారు. కావున వారి నివాసానికివెళ్లి వారిభౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరా మర్శించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు గుగులోత్ కృష్ణ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కల్మలచెరువు సర్పంచ్ బచ్చలకూరి శ్రీను , మాజీ సర్పంచ్ కుక్కునూరు అంజయ్య, గుగులోతు రాం బాబు గ్రామ శాఖ అధ్యక్షులు బాలు నాయక్ మాజీ డైరెక్టర్ షేక్ దస్తగిరి ,బెడదల రంగారెడ్డి, కోళ్ల కనకాల రెడ్డి గుగులోతు నాగేందర్ నాయక్ పుల్ సింగ్ నాయక్ బాబు నాయక్, దేవిలాల్ నాయక్ రవీందర్ నాయక్ శ్రీను నాయక శంకర్ నాయక్ రూపవత్ సోమ్లా, భూక్యా ఐత నాయక్, గుగులోత్ చెన్ను నాయక్, కార్యకర్తలు ఉన్నారు.

## చైనా మాంజా దారాలను విక్రయిస్తే కఠిన చర్యలు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్ః** గాలిపటాలలో చైనా మంజా దారాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గరిడేపల్లి ఎస్ ఐ చలికంటి నరేష్ అన్నారు. శనివారం గరిడేపల్లి మండల కేంద్రంలోని దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ...మండల ప్రజలు సంక్రాంతి పండుగ నేపథ్యంలో గాలిపటాలను చైనా మాంజా దారాలతో ఎగరవేయకూ డదన్నారు. మామూలు నూలు దారాలతో ఎగురవేయాలని కోరారు.ప్రభుత్వ ఆంక్షలు ఉల్లంఘించి చైనా మాంజాను విక్రయించిన,కొనుగోలు చేసి ఉప యోగించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని ఎస్ ఐ నరేష్ హెచ్చరించారు.

## వైభవంగా సంక్రాంతి సంబరాలు

**ఆలేరు,మేజర్ న్యూస్:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని స్థానిక ఏకశిల హై స్కూల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.తెలుగు సంస్కృతి,సంప్రదాయాలను విద్యార్థుల్లో పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా నిర్వహించింది.ఈ సందర్భంగా అమ్మాయిలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా,పాఠశాల ప్రాంగణం రంగురంగుల ముగ్గులతో అలరారింది. అబ్బాయిలకు కైట్ ఫెస్టివల్ (గాలిపటాల పోటీలు) నిర్వహించగా,విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత,పోటీ భావం,ఆత్మవిశ్వాసం మరింత పెరిగిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి జిల్లా డీసీసీ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ హాజరై,సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.రైతుల పండుగగా ప్రసిద్ధమైన సంక్రాంతి భారతీయ సంస్కృతిలో ఎంతో విశిష్టమైనదని, పండుగలు మనకు ఐక్యత,ఆనందం,పరస్పర గౌరవం నేర్పుతాయని ఆమె తెలిపారు.అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వి.ఇందిర మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు భారతీయ సంప్రదాయాలు,సంస్కృతి విలువలను కూడా అలవరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సి.ఉపేందర్ రెడ్డి,డైరెక్టర్ సి.సాయినికేతన్ రెడ్డి,ప్రిన్సిపాల్ వి.ఇందిర,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు..




**నూతనకల్, మేజర్ న్యూస్ః** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే వేషధారణలతో పాటు ఆధ్యాత్మికతను తెలియజేసే విధంగా సృష్టికర్తలైన బ్రహ్మ,విష్ణు,మహేశ్వరుల వేషధారణలు వేసి ప్రదర్శించడంతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలైన యక్షగానము,బుర్రకథ,గొల్ల సుద్దులు,గోదాదేవి కళ్యాణం వంటి నాటక ప్రదర్శనలను ప్రదర్శించి చూపరులను అలరించారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల గౌరవభావాలను పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న గౌడ్,మొగుళ్ళ వెంకటనారాయణ,మహమ్మద్ మతిన్,నల్లగొండ వెంకట్, మొగుళ్ళ మధు,సౌమ్య, ప్రియాంక,రాజేశ్వరి,నవ్య, హేమలత, సునీత,యాస్మిన్, ప్రియాంక,పావని,స్వప్న,శృతి, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ మృతి పార్టీకి తీరనిలోటు

**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాశిక .నరసింహ మృతి పార్టీకి తీరని లోటు అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ .బాలు నాయక్ అన్నారు. భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంగిరేకుల. నాగభూషణం, శ్రీనివాస్ యాదవ్ ,మాజీ సర్పంచ్ .జితేందర్ రెడ్డి ఉన్నారు.

## అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్ః** హుజూర్ నగర్ పట్టణంలో గ్రీన్‌ఉడ్ పాఠశాల యందు ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పండ్లు, భోగిమంటలు ,ముగ్గుల పోటీలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులతో ఏర్పాటు చేసిన రైతు బజారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సంక్రాంతి సంబరాల్లో తల్లిదండ్రులు కూడా పాల్గొని ఆనందించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలని రాబోయే తరాలకు అందించాలని ఉద్యేశంతో చదువుతో పాటు అన్ని పండుగలను పాఠశాలలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ శ్రీ తుమ్మ లూర్దు మరెడ్డి, డైరెక్టర్ సరితా, కరెస్పాండ్ డెంట్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజా రెడ్డి, పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో పత్రికల పాత్ర కీలకం

**చింతపల్లి, మేజర్ న్యూస్ః** ప్రజాస్వామ్యం పరిరక్షించడంలో పత్రికల పాత్ర ముఖ్యమైనదని పోలేపల్లి రాం నగర్ సర్పంచ్ దొంతగోని.యాదమ్మ అన్నారు. శనివారం గ్రామస్తులతో కలిసి నూతన సంవత్సరం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దొంతగోని శేఖర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మునుకుంట్ల. శేఖర్గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, గ్రామ వార్డు నెంబర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# ప్రజల భాగస్వామ్యంతో నో హెల్మెట్ - నో పెట్రోల్ కార్యక్రమం అమలు

## పాల్గొన్న జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్
## 500 మందికి హెల్మెట్‌లను అందించినఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** ప్రజల భాగస్వామ్యంతో నో హెల్మెట్ లో పెట్రోల్ కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేయనున్నట్లు నల్లగొండ జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారంమిర్యాలగూడపట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంప్ గ్రౌండ్‌లో నల్లగొండ జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నో హెల్మెట్ – నోపెట్రోల్ కార్యక్రమంలో మిర్యాలగూడఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలెంపా టి ,డీఎస్ పి రాజశేఖర్ రాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులుబత్తుల.లక్ష్మారెడ్డి,బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో 500 మంది హెల్మెట్ లను అందించగా జిల్లా ఎస్పి పంపిణీ చేశారు. అనంతరం ద్విచక్ర వాహనదారులతో కలిసి హెల్మెట్లు ధరించి పట్టణంలో అవగాహనర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూద్విచక్రవాహనాలలో ప్రయాణం చేసేసమయంలో హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలు జరిగి నప్పుడు ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యులనుసైతం కాపాడిన వారవుతారన్నారు. హెల్మెట్లు ధరించడంతో కాలుష్యం నుంచి మనలను మనం రక్షించుకో వచ్చునన్నారు. నేటి నుంచి పెట్రోల్ బంక్ లలో హెల్మెట్ లేని వాహనదారులకు పెట్రోల్ పోయకుం డానిబంధనలనుపకడ్బందీగాఅమలు చేయడంజరుగుతుందన్నారు. నిబంధనలుఅతిక్రమించిన వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయనహెచ్చరించారు. ఈకార్యక్రమంలోమిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని పోలీస్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు, వివిధ పార్టీల నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నొప్పులతో ఆస్పత్రికి వచ్చిన గర్భిణీ
### పట్టించుకోని హాస్పిటల్ సిబ్బంది



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మానవీయ విలువలు ప్రశ్నార్థకంగా మారాయి. బండారి సద్గుణ అనే గర్భిణీ కడుపు నొప్పులతో తీవ్రంగా బాధపడుతుండగా, హాస్పిటల్ సిబ్బంది. డాక్టర్లు ఎవ్వరూ స్పందించలేదని ఆమె భర్త ఆరోపించారు. శనివారం అర్ధరాత్రి 3 గంటల సమయంలో హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా, వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సుమారు అరగంట పాటు హాస్పిటల్ ముందు కూర్చుని వేచిచూడాల్సి వచ్చిందని తెలిపారు. ఈ సమయంలో ఒక్క సిబ్బంది కూడా పలకరించలేదని వాపోయారు. ఈ ఘటనపై వెంటనే జిల్లా అధికారులు స్పందించి, మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం కోరుతోంది. అలాగే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై మానవీయ కోణంలో కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతం



**మునగాల, మేజర్ న్యూస్ :** తాడ్వాయి గ్రామపంచాయతీ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు శనివారం సీమంతాలను నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చిపాపయ్య పాల్గొన్ని మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలను అన్నిరంగాల్లో రాణించడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు గుర్తుచేశారు. ఇద్దరు మహిళా గర్భిణులకు పండ్లు, గాజులు, స్వీట్లతో సీమంతాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ స్వర్ణలత, వార్డు సభ్యురాలు మొలుగూరి లాలమ్మ, అంగన్వాడీ టిచ్చర్స్ గౌతమి, రాణి, వేనేపల్లి అనితా, అలివేలు, అంగన్వాడీ ఆయా కొండమీది మంగమ్మ, ఆశ కార్యకర్తలు మయురి,కళమ్మ, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ,ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం



**మునుగోడు,మేజర్.న్యూస్:** మండలంలోని కాశవారిగూడెం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన బొల్లం రమేష్ యాదవ్ , ఉప సర్పంచ్ షేక్ జానీ పాషా లను శనివారం గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజల విశ్వాసంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులను గౌరవించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, పాఠశాలల అభివృద్ధికి గ్రామపంచాయతీ సహకారం అందిస్తామని తెలిపారు. విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతామని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంలో పంచాయతీ తోడ్పాటు అవసరమని అన్నారు. విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత వంటి అంశాల్లో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. మౌలిక సదుపాయాల మెరుగుదల విద్యార్థుల సౌకర్యా లు, పరిశుభ్రత సమన్వయంతో పనిచేసి గ్రామం అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చెన్నగొని ఉమాశంకర్ గౌడ్ ఉపాధ్యాయులు సాదక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు షేక్ యాకూబ్, షేక్ చోటేమియా, షేక్ సర్దార్, షేక్ కాసిం పాల్గొన్నారు.

## ఆలయంలో వైభవంగా నీరాట్టోత్సవములు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం గత 25 రోజులుగా ధనుర్మాస వ్రత మహోత్సవములు, గోదా అమ్మ వారి లక్ష్మీనారసింహ స్వామి వారిఅనుగ్రహముతో అత్యంత వైభవోపేతంగా భక్తుల సమక్షములో ప్రతిరోజూ నిర్వహించబడుచున్నాయి. అమ్మ వారి తిరుప్పావై వ్రత మహోత్సవాలలో భాగంగా శనివారం రోజు నుండి నీరాట్టోత్సవము లు 5 రోజు లు నిర్వహించుట జరుగుతుంది. మొదటి రోజు గోదా అమ్మవారికి విశేష నవకలశ తిరుమంజన స్నపనము తదుపరి విశేషముగా గోదాఅమ్మ వారి శ్రీస్వామి వారి తిరువీధుల్లో ఊరేగింపు శేవ మధ్యాహ్నం తిరుప్పావై మంటపములో తిరువారాధన ఆరగింపు తీర్థప్రసాద గోష్టి ఈ విధంగా ఐదు రోజులు నీరాట్టోత్సవములు నిర్వహింప బడుతాయఅబశ్రీశ్రీన్నారు. జనవరి 14 రోజునఅమ్మవారికి శ్రీ స్వామివారికి సాయంత్రం 7 గంటలకు గోదాకళ్యాణము, జనవరి 15 మధ్యాహ్నం 11-45 ని. లకు ఒడిబియ్య కార్యక్రమముతో ఈ నీరాట్టోత్సవములు ముగుస్తాయని ప్రఅబశ్రీశ్రీధానార్చకులు కాండూరి వేంకటాచార్యులు తెలిపారు.

## గుప్త నిధుల తవ్వకాల ముఠా అరెస్టు
### కేసు నమోదు చేసి 6 గురు వ్యక్తులను అదుపులో తీసుకున్న పోలీసులు
### జెసిపి, ఒక కారు, సెల్ ఫోన్లు,క్షుద్ర పూజల సామాగ్రిలు స్వాధీనం
### ఎస్ఐ మహమ్మద్ తక్యుద్దీన్



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన గుప్త నిధుల సభ్యుల ముఠా రాత్రి వేళలో గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా తవ్వకాలు నిర్వహిస్తున్న గుప్త నిధుల సభ్యుల ముఠా పట్టుబడిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల పరిధిలోని మాదాపూర్ గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై మహమ్మద్ తక్యుద్దీన్ తెలిపిన కథనం ప్రకారం.... మాదాపూర్ గ్రామ శివారు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు గుప్త నిధుల కోసం త్రవ్వకాలు జరుపుతున్నారని విశ్వసనీయ సమాచారం అందడంతో తమ సిబ్బందితో కలిసి ఆకస్మికంగా సంఘటన స్థలానికి చేరుకొని ఆరుగురు నిందితులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి ఒక హిటాచి( జెసిపి), ఒక కారు, క్షుద్ర పూజల కోసం ఉపయోగించిన పూజా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ ఈసీఐఎల్, చెందిన పులి కుమారస్వామి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,విజయవాడకు చెందిన రామినేని కృష్ణ కిషోర్, పాగోలు శ్రీనివాస్, ఆకుల నరసింహ, వీరితోపాటు ఖమ్మం కు చెందిన తాత కృష్ణ కాంత్, యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలానికి చెందిన పల్లపు వేణు, గా గుర్తించి,అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవ్వరు మూఢనమ్మకాలు క్షుద్ర పూజలను నమ్మి మోసపోవద్దని అన్నారు. అక్రమంగా గుప్తనిధుల తవ్వకాలు జరపడం చట్టరీత్య నేరమని ,ఎక్కడైనా ఇలాంటి అనుమానాస్పద త్రవ్వకాలు లేదా క్షుద్ర పూజల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## క్రీడలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట



**చింతపల్లి, మేజర్ న్యూస్:** క్రీడలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము పెద్దపీట వేస్తుందని పోలేపల్లి రాంనగర్ సర్పంచ్ దొంతగోని. యాదమ్మ అన్నారు. ఈరోజు మంగళవారం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోలే .రాజు ,మాజీ ఎంపీటీసీ మునుకుంట్ల. శేఖర్గౌడ్, జిల్లా నాయకులు దొంతగోని శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ చింతపల్లి మండల యూత్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ ,సత్తయ్య గౌడ్, క్రికెట్ టోర్నమెంట్ సభ్యులు, పోలేపల్లి రాంనగర్ గ్రామస్తులు తదితరులు ఉన్నాయి.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



**చింతప,ల్లి మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం సాయిరెడ్డిగూడెం చెందిన సర్పంచ్ గండేటి .వెంకటయ్య సూర్య నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. రిపోర్టర్ పోల. అశోక్ ,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరుదీక్షను జయప్రదం చేయాలి

మునుగోడు,మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్షను జయప్రదం చేయండి అని నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పందిరి సైదన్న పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర చరిత్రలో నిలిచిపోయిందన్నారు.కాలికి గజ్జలు కట్టుకొని, భుజాన గొంగడి వేసుకొని, డప్పు చప్పులతో, ఉప్పిడి ఉండి ఉపాసం ఉండి ఆటపాటలు ఆడుతూ ధూమ్ ధామ్ వల్ల ప్రతి మారుమూల పల్లెల్లో ప్రజలను చైతన్యపరిచి ఉద్యమ కళాకా రులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణం పోసిన వారిలో ముందు వరుసలో ఉన్నారన్నారు.రాష్ట్రం సాధించిన అనంతరం అదే కళాకారులు ఇప్పటివరకు ఉద్యోగాలు వారికి భద్రత గౌరవం లేకుండా జీవనం సాగించవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు.తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లేందుకు గత 12 సంవత్సరాలుగా వినతి పత్రాలు ధర్నాలు నిరసనలు చేపట్టినప్పటికీ స్పష్టమైన పరిష్కారం లభించలేదని తన ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వనం లింగన్న మాట్లా డుతూ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన కళాకారులను రాష్ట్రాన్ని పరిపాలించే పాలకులు మరి చిపోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో ఇక వేరే మార్గం లేక ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద పోరు దీక్ష చేపట్టవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు.అర్హులైన కళాకారులకు ప్రభుత్వం గుర్తించి వారికి ఉద్యోగఅవకాశాలు,ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఇది వ్యక్తిగత లాభాల కోసం చేపట్టిన పోరాటం కాదని కలను నమ్ముకుని బ్రతికే నిరుపేద కళాకారులను గౌరవం కోసం చేపట్టిన ఉద్యమమని ఈ సందర్భంగా 2026 జనవరి 20వ తేదీన ఉదయం 8 గంటలకు హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో పోరు దీక్ష కార్య క్ర మం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి తెలంగాణ



రాష్ట్రం లోని కళాకారులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రడం నర్సింగరావు, కోశాధికారి రాములు, మేడి సైదులు కళాకారులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. భద్రత చర్యలు పాటించాలి.!

**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:**సంక్రాంతి పండుగ సెలవులు ఉన్నందున పండుగలకు సొంత ఊళ్లకు, దూర ప్రాంతాలకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. కెమెరాలు మొబైల్ ఫోన్ కు అనుసందానం చేసుకోవాలి.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి చెప్పాలి.విలువైన వస్తువులను ఇంటిలో పెట్టరాదు. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారం, నగదు, విలువైన వసతులు ఉంటే లాకర్ లో పెట్టుకోవాలి.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. హెూమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది.ఇంటికిసంబంధిం చిన నాణ్యమైన సిసిటివి లు ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హెూమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం.స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ అందుబాటులో ఉంచుకోవాలి. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 లేదా సూర్యాపేట జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712686026 కు సమాచారం ఇవ్వాలఅబశ్రీశ్రీన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆలేరు,మేజర్ న్యూస్:** నేటి దినపత్రిక సూర్య 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను శనివారం ఆలేరు పట్టణంలో సి.ఐ యాలాద్రి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం సూర్య దినపత్రిక రిపోర్టర్ గంగదారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో స్నేహపూర్వక వాతావరణంలో ,ఉత్సాహంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా సీఐ యాలాద్రి మాట్లాడుతూ పత్రికలు ప్రజలు మరియు ప్రభుత్వానికి మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తున్నాయని అన్నారు.ప్రజల సమస్యలను ప్రతిరోజూ వెలుగులోకి తీసుకువచ్చి,వాటి పరిష్కారానికి మీడియా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో మీడియా నాల్గవ స్థంభంగా వ్యవహరిస్తూ సమాజ అభివ ృద్ధికి దోహదపడుతోందని తెలిపారు.సూర్య దినపత్రిక ప్రజల పక్షాన నిలబడుతూ,నిజాయితీతో వార్తలను అందిస్తూ విశేష ఆదరణ పొందుతున్నదని కొనియాడారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువచ్చి ప్రజల హక్కుల పరిరక్షణలో తనదైన పాత్రను పోషిస్తున్నదని అభినందించారు .క్యాలెండర్‌లోపండుగలు,ముఖ్యమైనజాతీయ దినోత్సవాలు ,ప్రభుత్వ సెలవులు వంటి అనేక ఉపయోగకరమైన వివరాలను పొందుపరచడం ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ ఆంజనేయులు,కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

## కోడి పిల్లల పంపిణీ



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని పలివెల గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం కోడి పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు ఆనగంటి కృష్ణ, గోసుకొండ మల్లేష్ లు హాజరై మహిళలకు కోడి పిల్లలను పంపిణీ చేశారు.అనంతర వార్డ్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. దీంతో మహిళల ఆదాయం పెరుగుతుందని, కుటుంబ స్థాయిలో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు కార్యక్రమంలో సిసి శంకర్, వివోఏ గోసుకొండ సంతోష, గుర్రం భాగ్యలక్ష్మి, వివో అధ్యక్షురాలు వరికుప్పల పావని, చొల్లేటి సుజన, గోసుకొండ లింగమ్మ, ముత్తమ్మ, గోసుకొండ మారమ్మ, లక్ష్మి, ఆనగంటి పద్మ, నరసింహ, వరికుప్పల పద్మ, గోసుకొండ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గుండెచప్పుడు సూర్య దినపత్రిక



**చింతపల్లి, మేజర్ న్యూస్:** తెలంగాణ గుండె చప్పుడు నేటి సూర్య దినపత్రిక అని గోడకొండ్ల సర్పంచ్ కాశగోని .వెంకటయ్య అన్నారు. శనివారం గ్రామంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. చింతపల్లి సూర్య రిపోర్టర్ పోల.అశోక్ . మాజీ సర్పంచ్ విజయ్ , వార్డు నెంబర్లు అంకం. శీను, గ్రామస్తులు వెంకటేష్, జమ్ముల వెంకటయ్య, ఈదయ్య, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని గ్రామ ప్రజలు సంక్రాంతి పండుగకు ఎవరైనా బయటి ప్రాంతాలకు కానీ, తమ సొంత గ్రామాలకు కానీ వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని పోచంపల్లి ఎస్సై కే భాస్కర్ రెడ్డి అన్నారు .శనివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో పట్టణంలో ఉన్న ప్రజలు సంక్రాంతి పండగకి వేరే ఊరు వెళ్లే సందర్భంలో తమ ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు అయిన బంగారం, వెండి, డబ్బుల ను తమతో పాటు జాగ్రత్తగా తీసుకుపోవాలి అని, ఇంటికి తాళం వేసి, విలువైన వస్తువులు ఇంట్లో పెట్టరాదు అని, ఇంటికి తాళం వేసుకొని, తమ సొంత గ్రామాలకు వెళ్లే వారు, వారి యొక్క ఇంటి అడ్రెస్స్ ను పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా సంక్రాతి పండుగ సందర్భంగా పతంగి ఎగురవేసే వారు నిషేదించ బడిన చైనా మాంజ ను ఉపయోగించరాదని, నిషేదించ బడిన చైనా మాంజను ఉపయోగించిన గాని, అమ్మిన గాని, చైనా మాంజ వలన ఎటువంటి ప్రమాదములు జరిగిన, వాటిని ఉపయోగించిన వారిపై, అమ్మిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చెవిటి వెంకన్న చిత్రపటానికి పాలభిషేకం



తిరుమలగిరి మేజర్ న్యూస్:- తిరుమలగిరి మండలం రాఘవాపురం గ్రామంలో మాజీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ చిత్ర పటానికి గ్రామ సర్పంచ్ దారావత్ చిరంజీవి,గ్రామ ప్రజలు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిరంజీవి మాట్లాడుతూ చెవిటి వెంకన్న యాదవ్ కృషి తో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మామిడాల నుండి కుంట్లపలి వరకు దాదాపు 18.4 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు నిర్మాణం కు నిధులు మంజూరు చేయించారాని అన్నారు. త్వరలో రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు. గ్రామల ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చిన చెవిటి వెంకన్న యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ మంజుల, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు బీమా కోటేష్ కత్తి శీను రామ్మూర్తి ధరావత్ నాగన్న మెగ్య శీను శ్రీమన్ సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా



**మునుగోడు,మేజర్ న్యూస్:** చల్మెడ గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని చల్మెడ సర్పంచ్ బండమీద యాదయ్య అన్నారు.శనివారం మండలంలోని చల్మెడ గ్రామంలో సంక్రాంతి పండుగని పురస్కరించుకొని గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామం పలు వీధుల్లో మొరం మట్టిని పోయించారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం పని చేస్తానానని తెలిపారు.అనంతరం పలు విధులలో వీధిలైట్లను ఏర్పాటు చేయించారు.ఈ కార్యక్రమంలో చల్మెడ సీపీఐ శాఖ కార్యదర్శి నందిపాటి అశోక్ కుమార్, ఏఐవైఎఫ్ గ్రామ అధ్యక్షులు కట్ట దశరథతో తది తరులు పాల్గొన్నారు.

# మోత్కూర్‌ను సుందరీకరణగా మార్చడమే లక్ష్యం





## ఎమ్మెల్యే సామేల్

**మోత్కూర్,మేజర్ న్యూస్:** మోత్కూరు మున్సిపాలిటీని సుందరీ కరణ ను చేయడమే తన ముందున్న లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శనివారం స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మోత్కూరు పట్టణం అధ్వానంగా ఉండేదని తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలి ఏడాదిలోని సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని, జామ చెట్లబావి బి. టి రోడ్డు ను ఇటీవల శంకుస్థాపన చేశామని, మరో నెల రోజుల్లో ఈ రోడ్డు పూర్తికానున్నదని తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా, పద్మశాలి, డ్రైవర్ కాలనీలతో పాటు ధర్మాపురం, బుజిలాపురం దేవాలయం చుట్టూ 500 మీటర్ల వరకు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంతంలో సి.సి. రోడ్డు నిర్మాణా లను త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు. మోత్కూరులో అంబేద్కర్, బాబు జగీ జ్వన్ రావు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామని,చెరువు కట్ట వద్ద ఉన్న పోతన కళాభవనం స్థలంలో దుకాణాల సముదాయాలు (షటర్లు ) ఏర్పాటుచేసి మున్సిపల్ కు ఆదాయంవచ్చే విధంగా కృషి చేస్తానని, ఇదే స్థలం లో మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుండి శ్రీకాంత్ చౌరస్తా వరకు డ్రైనేజీ సమస్యను క్లియర్ చేస్తామన్నారు. మున్సిపల్ పరిధిలోని 165 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యయని, వాటికి లబ్ధిదారుల ఖాతాలకు 8 కోట్ల 25 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని,మరో 29 ఇండ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు. తాము సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామని గత పాలకులు ఇసుక మాఫియా, ప్రతి పనిలో దోపిడీ చేశారన్నారు. మోత్కూరు పట్టణంలోని 645 ఇండ్ల నిర్మాణాలు బ్లాక్ లిస్ట్ లో పెట్టారని తన దృష్టికి వచ్చిందని , ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు తన చరవాణి ద్వారా మాట్లాడుతూ ఈ నిర్మాణాలకు అన్యాయం జరగకుండా యధావిధిగా కొనసాగించాలని కోరగా కలెక్టర్ 4,5 రోజులల్లో సమస్య పరిష్కారం అవుతుందని ప్రజలు ఏలాంటి ఆందోళన గురికావద్దని చెప్పినట్లు సామేల్ వివరించారు. గత పాలకులు కమిషన్ల కోసమే పనులు చేశారని అందులో భాగంగానే మినీ ట్యాంక్ బండ్ వద్ద చెరువుకట్ట కృంగి పోయిందని, ఈ బి. టి.రోడ్డు కృంగడానికి వారి వైఫల్యమేనని పేర్కొన్నారు. ఈ రోడ్డుపై ఇరిగేషన్ అధికారులతో మాట్లాడానని త్వరలో కోటి రూపాయలు మంజూరు కానున్నదని అన్నారు. మోత్కూరులో ఆర్టీసీ బస్ డిపో, 30 పడకల ఆసుపత్రి త్వరలో ముమ్మాటికి ఏర్పాటు కానున్నదని, ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించానని తన హయంలోనే వీటిని నేరవేరుస్తానని అన్నారు.సి. ఎం. రేవంత్ రెడ్డి పరిపాలనలో మోత్కూరు మున్సిపాలిటీ కి ఇప్పటికే 40 కోట్లు తిరుమలగిరి మున్సిపాలిటీకి 25 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులలో గెలిపించాలని కోరారు. రాజన్న గూడెం, ఇందిరానగర్ , అభివృద్ధి కాలనీలను పరుస్తానని గాంధీనగర్ లో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ , ప్రహరి గోడ నిర్మించడంతోపాటు ఫంక్షన్ హాల్ ను ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కాశవారి గూడెం నుంచి వలిగొండ రోడ్డుకు కలపాలని నిర్ణయం తీసుకున్నామని, త్వరలో ఆ రోడ్డును కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం అంగడి బజార్లో రోడ్డు పనులను పరిశీలించడంతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం



**చింతపల్లి,మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ప్రశాంత పూరి తండా సర్పంచ్ కేతావత్. శ్రీనివాస్, గొల్లపెల్లి సర్పంచ్ అనంతుల.శ్రీను అన్నారు. గొల్లపల్లి గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం పంపిణీ ప్రారంభం తర్వాత, ప్రతి పేద వాడు కడుపునిండా సన్నబియ్యం తింటున్నాడని దీనికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు అన్నారు. గొల్లపల్లి ,ప్రశాంత పురి తండా ప్రజలు సన్న బియ్యాన్ని సద్విని చేసుకోవాలని సర్పంచులు అన్నారు. రేషన్ డీలర్ శేఖర్ రెడ్డి, సన్న బియ్యం లబ్ధిదారులు ,గ్రామ ప్రజలు ఉన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**చింతపల్లి మేజర్ న్యూస్:** సూర్య దినపత్రిక ప్రజల బడుగు బలహీన వర్గాల పత్రిక అని చింతపల్లి మండలం ప్రశాంత్ పూరి తండా సర్పంచ్ కేతావత్ .శ్రీనివాస్ అన్నారు.శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో సూర్యా దినపత్రిక కేలండర్ను ఆవిష్కరించారు.. వార్డు నెంబర్ లు, లక్ష్మీ నరసింహ, లచ్చిరాం, గ్రామస్తులు భాస్కర్, గోపాల్, మేఘ్యు, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

# సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:**మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం లోనేటి దినపత్రిక సూర్య2026నూతనసంవత్సర క్యాలెండర్ ను నేటి దిన పత్రిక సూర్య మిర్యాలగూడ ఆర్ సి ఇంచార్జీషేక్.మౌలాలి, గ్రామపంచాయతీ కార్యదర్శులతో ,తో కలిసి ఎంపీడీఓ వంశీధర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో పత్రికల పాత్ర ముఖ్యమైందని, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీసి ప్రభుత్వాల దృష్టికి,అధికారుల దృష్టికి తీసుకురావడంలో పత్రికలపాత్ర గణనీయమన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సూర్యదినపత్రిక సబ్బండా వర్గాల సమస్యలపై స్పందిస్తూ ప్రజాఉద్యమాలను,ప్రభుత్వం దృష్టికి అధికారులకు తెలిసే విధంగాకథనాలు ప్రచురిస్తుందన్నారు.కల్పిత కథనాలకు చోటు లేకుండా వాస్తవాలతో వార్తలు రాయడంలో నేటి దినపత్రిక సూర్య పత్రిక యాజమాన్యం రిపోర్టర్ లు ముందున్నారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పత్రికా సిబ్బందికి తెలుగు ప్రజలందరికీ నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంగీత,మాడ్గులపల్లి మండల గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎక్ ఖాసిం, సంకేపల్లి శ్రవణ్ రెడ్డి, సయ్యద్ ఇస్రత్, చౌగాని రామయ్య, మోదుగు నాగేందర్ రెడ్డి, బీరెల్లి సతీష్ రెడ్డి, పూసపాటి నరేష్, ఎస్ కార్తీక్, మహమ్మద్ వారిస్, నన్నేబోయిన అశోక్, నీలకంతం సంతోష్ కుమార్, బొల్లెపల్లి సురేష్, నంద్యాల వనకర్ , యారగోని సైదులు, షేక్ బషీర్, గుండగొని జానయ్య, ముదిమాణిక్యం అన్నపూర్ణ, దేవరకొండ రాధ, షాకిరబేగం, కందుల కావ్య, మునగాల భబిత, లతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య,సర్పంచ్ పులికంటి సుధాకర్, ఉప సర్పంచ్ ఎలిజర్ల శ్రీను,ప్రజా ప్రతినిధులు,నేటి దినపత్రిక నేరడుగోమ్ము మండల రిపోర్టర్ బెజవాడ శంకర్ గౌడ్ తో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో పత్రికల పాత్ర చాలా ముఖ్యమైందని అన్నారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీసి ప్రభుత్వాల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావడంలో పత్రికల పాత్ర గణనీయంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సూర్య దినపత్రిక కార్మికుల,కర్షకుల,మహిళల,విద్యార్థుల సమస్యలపై చేసే ప్రజా ఉద్యమాలను, ప్రభుత్వం దృష్టికి అధికారులకు తెలిసే విధంగా కథనాలు ప్రచురిస్తూ..కల్పిత కథనాలకు చోటు లేకుండా వాస్తవాలతో వార్తలు రాయడంలో నేటి దినపత్రిక సూర్య పత్రిక యాజమాన్యం,రిపోర్టర్లు ముందున్నారని కొనియాడారు.అదే విధంగా పత్రికా సిబ్బందికి తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, సర్పంచ్లు సుధాకర్,రవి నాయక్, నేరడుగొమ్ము ఉప సర్పంచ్ శ్రీను,మాజీ ఎంపీటీసీ లు గిరి యాదయ్య,అన్నపురెడ్డి వెంకటయ్య,రిపోర్టర్ శంకర్ గౌడ్,వార్డ్ మెంబెర్ శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్,శ్రీను,బాల్ రాం, నాగార్జున,ముత్యాలు, వినయ్,యాదయ్య, కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలలో నెంబర్ వన్ పత్రిక సూర్య దినపత్రిక



**పాలకీడు, మేజర్ న్యూస్:**పాలకీడు మండల కేంద్రంలో ఈరోజు సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహారావు, కోదాడ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి, హుజూర్నగర్ సిఐ చలమంద రాజు, పాలకీడు ఎస్సై ఆర్ కోటేష్, పాలకీడు మండల రిపోర్టర్ ఇరుకు నాగరాజు చేతుల మీదుగా సూర్య నూతన సంవత్సర శుభాకాంక్షలతో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.జిల్లాఎస్పీ కొత్తపల్లి నరసింహారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో పత్రికల పాత్ర చాలా ముఖ్యమైందని ఎమ్మెల్యే అన్నారు.ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీసి ప్రభుత్వాల దృష్టికి,అధికారుల దృష్టికి తీసుకురావడంలో పత్రికల పాత్ర గణనీయంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సూర్య దినపత్రిక కార్మికుల,కర్షకుల,మహిళల, విద్యార్థుల సమస్యలపై చేసే ప్రజా ఉద్యమాలను,ప్రభుత్వం దృష్టికి అధికారులకు తెలిసే విధంగా కథనాలు ప్రచురిస్తూ..కల్పిత కథనాలకు చోటు లేకుండా వాస్తవాలతో వార్తలు రాయడంలో నేటి సూర్య పత్రిక యాజమాన్యం రిపోర్టర్లు ముందున్నారని కొనియాడారు.అదే విధంగా పత్రికా సిబ్బందికి తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహారావు, డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, హుసునగర్ సర్కిల్ సీఐ చలమంద రాజు, పాలకీడు మండల ఎస్ ఐ ఆర్ కోటేష్, ఏఎస్ఐ దానియేలు, జంధార్ కానిస్టేబుల్ బృందం పాలకీడు సూర్య రిపోర్టర్ ఇరుకు నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.